# ఇలా చదివితే కేంద్ర కొలువు మీ సొంతం

**మీరు డిగ్రీ పూర్తి చేశారా? మంచి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా? కేంద్ర కొలువులు. చక్కటి హోదాతో కూడిన జీతభత్యాలు, పదోన్నతులు. వారంలో ఐదు రోజులు పనిదినాలు. సాఫ్ట్‌వేర్‌కు ఏ మాత్రం తగ్గని జాబ్స్... వీటిన్నింటి సమాహారమే కేంద్రంలోని వివిధ శాఖల్లో గ్రూప్ బీ, సీ పోస్టుల భర్తీకి నిర్వహించే ఎస్ఎస్‌సీ సీజీఎల్-2024 నోటిఫికేషన్. పరీక్ష విధానం, అర్హతలు, ఎంపిక, ప్రిపరేషన్ విధానం, సిలబస్ గురించి తెలుసుకుందాం...**

## ఎస్ఎస్‌సీ సీజీఎల్-2024

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్**
- కేంద్రంలోని వివిధ శాఖల్లో గ్రూప్ బీ, సీ, డీ తదితర పోస్టుల భర్తీతోపాటు కేంద్ర సాయుధ దళాల్లో వివిధ ఖాళీల భర్తీని ఈ సంస్థ నిర్వహిస్తుంది. దీనిలో అత్యంత క్రేజీ కలిగిన జాబ్ నోటిఫికేషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (సీజీఎల్) ఎగ్జామ్.

**సీజీఎల్:** గ్రూప్ బీ, సీ పోస్టుల భర్తీకి ఎస్ఎస్‌సీ ఏటా దీన్ని నిర్వహిస్తుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల్లో, డిపార్ట్‌మెంట్స్, ఆర్గనైజేషన్స్‌తోపాటు పలు రకాల రాజ్యాంగబద్ధ సంస్థలు, బాడీస్, ట్రిబ్యునల్స్ తదితరాల్లో ఖాళీలను భర్తీ చేస్తారు.

**మొత్తం ఖాళీలు:** 17727

**సీజీఎల్‌తో భర్తీ చేసే గ్రూప్ బీ పోస్టులు**

- అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్
- ఇన్‌స్పెక్టర్
- అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్
- సబ్ ఇన్‌స్పెక్టర్
- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్
- ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్
- రీసెర్చ్ అసిస్టెంట్
- డివిజినల్ అకౌంటెంట్
- జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్
- జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్

**సీజీఎల్ ద్వారా ఖాళీలు భర్తీ చేసే శాఖలు**
- సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్, ఇంటెలిజెన్స్ బ్యూరో, రైల్వే మంత్రిత్వ శాఖ, విదేశాంగ శాఖ, ఏఎఫ్‌హెచ్‌క్యూ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, సీబీడీటీ, సీబీఐసీ, డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ, సీబీఐ, పోస్టల్ శాఖ, కమ్యూనికేషన్ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్, ఆర్థిక శాఖ, ఎన్‌హెచ్‌ఆర్‌సీ, కాగ్, ఎన్ఐఏ, ఎంహెచ్ఏ, స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ శాఖ, సీజీడీఏ, కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్, మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ తదితర శాఖలు.

**గ్రూప్ సీ పోస్టులు**
- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇన్‌కంట్యాక్ (సీబీడీటీ)
- ఆడిటర్
- అకౌంటెంట్
- జూనియర్ అకౌంటెంట్
- పోస్టల్ అసిస్టెంట్/సార్టింగ్ అసిస్టెంట్
- సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్/యూడీసీ
- సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- ట్యాక్స్ అసిస్టెంట్
- సబ్ ఇన్‌స్పెక్టర్ (సీబీఎన్)

**ఎవరు అర్హులు?**
- 2024, ఆగస్టు 1 నాటికి 18–27/32 ఏండ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఆయా పోస్టులకు వయస్సు వేర్వేరుగా ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**నోట్:** రిజర్వ్‌డ్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.

**అర్హతలు:** జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులకు డిగ్రీతోపాటు ఇంటర్ స్థాయిలో మ్యాథ్స్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి లేదా డిగ్రీలో స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. గ్రేడ్–2 స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ పోస్టుకు డిగ్రీలో స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ఎన్‌హెచ్‌ఆర్‌సీలో రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టుకు డిగ్రీతోపాటు ఏడాది రీసెర్చ్ అనుభవం, లా డిగ్రీ లేదా హెచ్‌ఆర్‌లో డిగ్రీ ఉండాలి.
- మిగిలిన అన్ని పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైతే సరిపోతుంది.

**ఎంపిక విధానం**
- రెండు దశల్లో ఉంటుంది
- టైర్–1, టైర్–2

**టైర్–1**
- ఇది కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్
- జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 25 ప్రశ్నలు– 50 మార్కులు
- జనరల్ అవేర్‌నెస్ నుంచి 25 ప్రశ్నలు– 50 మార్కులు
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 25 ప్రశ్నలు–50 మార్కులు
- ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ నుంచి 25 ప్రశ్నలు–50 మార్కులు
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- ఆబ్జెక్టివ్ విధానంలో, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో ఉంటుంది. ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ మాత్రం ఇంగ్లిష్‌లోనే ఉంటుంది.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.50 మార్కుల కోత విధిస్తారు.

**టైర్–2**
- ఇది రెండు పేపర్లు ఉంటుంది. పేపర్–1, 2. వీటిని రెండు షిఫ్టులు/రోజులో నిర్వహిస్తారు.
- పేపర్–1 అన్ని పోస్టులకు తప్పనిసరి.
- పేపర్–2 అనేది జేఎస్‌వో, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా రాయాలి.
- పేపర్–1లో మూడు సెషన్లు ఉంటాయి.
- సెషన్–1లో మ్యాథమెటికల్ ఎబిలిటీ, రీజనింగ్ అండ్ జనరల్ ఇంటెలిజెన్స్ నుంచి 60 ప్రశ్నలు ఇస్తారు.
- మొత్తం 180 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి రెండు గంటల పదిహేను నిమిషాలు.
- సెషన్–2లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ నుంచి 45 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ నుంచి 25 ప్రశ్నలు ఇస్తారు.
- మొత్తం 70 ప్రశ్నలు. 210 మార్కులు.
- సెషన్–3లో రెండు మాడ్యూల్స్ ఉంటాయి. మొదటి మాడ్యూల్‌లో కంప్యూటర్ నాలెడ్జ్ పై టెస్ట్ ఉంటుంది. దీనికి 60 మార్కులు. రెండో మాడ్యూల్‌లో డేటా ఎంట్రీ స్పీడ్ టెస్ట్ ఉంటుంది.

**నోట్:** పేపర్–2 స్టాటిస్టిక్స్‌పై ఉంటుంది. దీనిలో 100 ప్రశ్నలు, 200 మార్కులు. పరీక్ష సమయం రెండు గంటలు.

**నోట్:** నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు ఒక మార్కు కోత విధిస్తారు. కొన్ని సెక్షన్లలో 0.50 మార్కులు కోత విధిస్తారు.

**సిలబస్**
- టైర్–1లో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్‌లో వెర్బల్, నాన్ వెర్బల్‌పై ప్రశ్నలు ఇస్తారు.
- జనరల్ అవేర్‌నెస్‌లో మన చుట్టూ ఉన్న సొసైటీ, ఎన్విరాన్‌మెంట్‌పై ప్రశ్నలు ఇస్తారు. ఇండియా, పొరుగు దేశాలపై, హిస్టరీ, కల్చర్, జాగ్రఫీ, ఎకనామిక్స్, జనరల్ పాలసీ అండ్ సైంటిఫిక్ రీసెర్చ్‌పై ప్రశ్నలు ఇస్తారు.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో నంబర్ సిస్టమ్, దశాంశాలు, భిన్నాలు, శాతాలు, నిష్పత్తి, అనుపాతం, వర్గమూలాలు, సగటు, వడ్డీ, లాభనష్టాలు, పార్టనర్‌షిప్ బిజినెస్, కాలం–దూరం, కాలం–పని అంశాలపై నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- ఇంగ్లిష్ కాంప్రహెన్షన్‌లో ఇంగ్లిష్ భాషలో ప్రాథమిక అంశాలను, భావనలను పరీక్షిస్తారు. పదో తరగతి స్థాయిలో ఉంటాయి.
- టైర్–2 సిలబస్‌ను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

నోట్: టైర్–1, 2, డేటా ఎంట్రీ స్పీడ్ టెస్ట్, అవసరమైన పోస్టులకు ఫిజికల్ స్టాండర్డ్ మెజర్‌మెంట్స్/ఫిజికల్/ మెడికల్ టెస్ట్‌లు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.



**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జూలై 24
**టైర్–1 పరీక్షలు:** సెప్టెంబర్/అక్టోబర్‌లో
**టైర్–2 పరీక్షలు:** డిసెంబర్‌లో
**వెబ్‌సైట్:** https://ssc.gov.in

## ప్రిపరేషన్ ప్లాన్

**జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్**
- దీనిలో వెర్బల్, నాన్ వెర్బల్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- ఎక్కువ మార్కులు స్కోర్ చేయగలిగే సబ్జెక్టు
- ముఖ్యంగా అనాలజీ, కోడింగ్, డీకోడింగ్, ఆడ్‌మన్ అవుట్, సిరీస్ తదితర అంశాల నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి.
- గత ఐదేండ్ల ప్రశ్నపత్రాలను పరిశీలించి ఏయే చాప్టర్ల నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో పరిశీలించాలి. తర్వాత వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలి.
- ఈ విభాగానికి ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే అంత మంచి స్కోర్ సాధించే అవకాశం ఉంది.

**జనరల్ అవేర్‌నెస్**
- దీనిలో వర్తమాన అంశాల కోసం రోజూ కనీసం ఒక దినపత్రికతోపాటు మంత్లీ మేగజైన్ చదవాలి. పర్యావరణం, భారతదేశం, పొరుగు దేశాల సంబంధాలు ఇంతర అంశాలకు సంబంధించి ప్రశ్నలు ఇస్తారు. కరెంట్ అఫైర్స్ కోసం తప్పనిసరి నిత్యజీవింలో మన చుట్టూ జరుగుతున్న ముఖ్యాంశాలను పరిశీలనతో చూడాలి. చరిత్ర, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీకి ఎన్‌సీఈఆర్‌టీ పదో తరగతి స్థాయి పుస్తకాలతోపాటు కొత్తగా వచ్చిన మార్పులు ముఖ్యంగా పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ అంశాలను కూడా గమనిస్తూ సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి. వీటికి సంబంధించి మార్కెట్‌లో దొరికే ఏదైనా మంచి మెటీరియల్ తీసుకుని ఒకటికి రెండుసార్లు రివిజన్ చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చు. డిగ్రీలో ఏ సబ్జెక్టు చదివిన వారికైనా మంచి మార్కులను తెచ్చిపెట్టే అంశం.



**ఇంగ్లిష్ కాంప్రహెన్షన్**
- పదో తరగతి స్థాయిలో ఇంగ్లిష్‌ను పరీక్షిస్తారు.
- ముఖ్యంగా గ్రామర్‌పై పట్టు పెంచుకోవాలి. రోజూ ఇంగ్లిష్ పేపర్ చదవితే మంచిది. దీనివల్ల భాషపై పట్టు వస్తుంది. ముఖ్యంగా సినానిమ్స్, యాంటోనిమ్స్, వాయిస్, స్పీచెస్, ఇడియమ్స్‌పై ఎక్కువ ప్రశ్నలు ఇస్తారు. ఒక ప్రామాణిక గ్రామర్ బుక్ తీసుకుని సిలబస్‌లోని అంశాలను బాగా ప్రాక్టీస్ చేస్తే మంచి మార్కులు సాధించవచ్చు.

**క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్**
- ఈ విభాగంలో ఎక్కువ మార్కులు రావాలంటే ప్రాక్టీస్ కీలకం.
- ముఖ్యంగా సింప్లిఫికేషన్స్ కోసం ఎక్కువసార్లు ప్రాక్టీస్ చేస్తే మంచిది. అప్పుడు తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరు. కాలం, దూరం, పని, లాభనష్టాలు, శాతాలు, వడ్డీలు, సగటు, భాగస్వామ్యం తదితర అంశాలపై రోజూ నిర్ణీత టాపిక్‌ను లక్ష్యంగా పెట్టుకుని సరైన సమయంలో వాటిని పూర్తి చేయడం, రివిజన్ చేయడం చేస్తే మంచి మార్కులు సాధించవచ్చు.

**చదవాల్సిన బుక్స్**
- ఇంగ్లిష్‌కు రెన్ అండ్ మార్టిన్ గ్రామర్
- కరెంట్ అఫైర్స్‌కు ఒక ఇంగ్లిష్ పేపర్/మంత్లీ మేగజైన్ ఫాలో కావాలి.
- వెర్బల్, నాన్ వెర్బల్‌కు ఆర్ఎస్ అగర్వాల్ లేదా మరే ఇతర ప్రామాణికమైన బుక్
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌కు అరిహంత్/దిశ లేదా ఇతర ప్రామాణికమైన పబ్లిషర్ నుంచి వచ్చిన పుస్తకం చదివితే సరిపోతుంది.